125068901

అధ్యాపకులారా!

మానవులకు అత్యవసరమైనది సద్గుణము, సదాచారము. ఇవి మానవుని నీతిపైన ఆధారపడి వుంటున్నవి. నీతి అనగా నడవడిక యొక్క పూర్ణస్వరూపమే. రాజ్యముగాని, సంఘముగానీ, వ్యక్తిగాని యీ నీతిని కోల్పోయినప్పుడు లేక నీతికి విరుద్ధముగా ప్రవర్తించినప్పుడు యిది రాజ్యము సంఘము వ్యక్తి పతనమగుటయే కాక అనేక సంవత్సరములనుండి సంపాదించుకున్న నాగరికతను పతనము గావించుకుంటుంది. తనను తాను శాసించుకొనగలిగినటువంటి వాడు మాత్రమే యితరులను శాసించుటకు అధికారి కాగలడు. తనను తాను శాసించుకొనటమునే సంస్కృతమునందు దమము అన్నారు. ఈ దమమును సాధించినవాడె దాంతుడు. ఈనాడు లోకమునకు దాంతుడు కావలెనుగాని వేదాంతుడు కానక్కరలేదు. దాంతుడనగా శాసించుకొను శక్తి కల్గినవాడు దాంతుడు. జాతి యొక్క దేశము యొక్క అభివృద్ధి గాంచవలెనన్న కేవలము ఒక మేడలు, మిద్దెలు, మిల్లులు యిత్యాది అభివృద్ధి గాంచుటమే దే దేశము యేమాత్రము కూడను అభివృద్ధిని పొందలేదు. నీతిపరులైన స్త్రీపురుషులు కావాలి. ఈనాటి లోకములో పలసిరిసంపదలుగాని భోగభాగ్యములుగానీ, నీతి నిజాయితీలవల్లనే ఆశ్రయించి వున్నాయి. భగవంతుని యొక్క స్థిరనిలయము కూడను నీతి నిజాయితీలే. జ్ఞాన విజ్ఞానముల యొక్క విలాసస్థానములైన వేదములు కూడను నీతి నిజాయితీలపైననే ఆధారపడి వున్నది.

ఇట్టి నీతి నిజాయితీలు విద్యార్థులయందు అత్యవసరము. విద్యార్థులకు నీతి నిజాయితీలను బోధించవలెనన్న అధ్యాపకులు అత్యవసరము. కేవలము విద్యార్థులకు తమకు తాము సంస్కరింప చేసుకునే శక్తి వుండదు. తల్లితండ్రులకు కొంతమందికి వుండవచ్చునేమోగాని చాలామందికి పిల్లలను సంస్కరింప చేసే శక్తి సామర్థ్యములు సర్వులకు తల్లితండ్రులకు వుండవు. వారి వారి గృహస్థ పరిస్థితులను పురస్కరించుకొని వారి సంస్కార శక్తిని కొంతవరకు మాత్రమే పెంచుకొనుటకు వీలవుతుంది. గానీ ఉచితముగా అభివృద్ధి గావించుకొనుటకు యిది సాధ్యము కాదు. అట్టి సంస్కరింప చేసే అధికారము ఒక్క గురువునకు మాత్రమే వున్నది. ఇతనికి విద్యాశక్తియందు, అనుభవశక్తియందు, ఆచరణశక్తియందు, ప్రబోధశక్తియందు, ప్రచారశక్తియందు అధ్యాపనిగా వుండినటువంటి వ్యక్తి యిట్టి పిల్లలకు ప్రబోధించుటకు తగిన అధికారిగా వుండగలడు. శిల్పి ఒక శిల్పమును అనేక రీతులుగా సంస్కరించి యే విధముగాను వుపయోగములేని శిలను గొప్ప విలువైన రూపకముగా తీర్చిదిద్దుతాడు. ఈ విధమైన సుందరమైన

1250689024

రూపముగా తయారు చేసిన శిల్పి ఆ సుందర రూపము దేవాలయమునందు ప్రతిష్ఠ చేసి తద్వారా అనేక వ్యక్తుల వందనములందుకుంటుంది ఆ శిల. ఎట్టి వుపయోగము లేని శిల యీనాడు యిందరి వందనములు అందుకోటాము ఎంత గొప్పదనము. ఎవరినుంచి వచ్చింది దీని విలువ. ఇది శిల్పి యొక్క శక్తి సామర్థ్యముల చేతనే యింత విలువ వచ్చింది. అదే విధముగనే యీనాటి మానవుడు నిరుపయోగమైన మానవుడు, శక్తిహీనుడైన మానవుడు సరైన స్థితికి మనము తీసుకొని రావలెనంటే అధ్యాపకుడే దీనికి శిల్పి. అధ్యాపకుడు ఏ విధమైన ప్రబోధలు తనకు అందిస్తాడో, అధ్యాపకుడు యే విధమైన నడతను తనకు అందిస్తాడో వాని భవిష్యత్తు దానిపైన ఆధారపడి వుంటుంది.

ఈ నాటి విద్యార్థులకు తెలివితేటలు అధికముగా వున్నవనే సత్యమును ఉపాధ్యాయులు మరువకూడదు. మనకు ఉపాధ్యాయులు బోధించే బోధన లోపల ఎంతవరకు ఉపాధ్యాయులు దీనిని ఆచరిస్తున్నారు అనే దృష్టి అధ్యాపకులపైన వుంటున్నది. కనుకనే అధ్యాపకుడు తన యొక్క నిత్యాచరణయందు వుండిన విషయములను విద్యార్థికి బోధించుటకు సంసిద్ధుడై వుండాలి. అప్పుడే విద్యార్థి దానిని సులభముగా అనుసరించగలడు. కనుక మొట్టమొదట అధ్యాపకుడు తెలివితేటలు కలిగిన ఒక శిల్పిగా రూపొందాలి. రెండవది విద్యార్థి యొక్క జీవితము ఒక సుందరమైన పూలతీగవంటిది. ఇలాంటి సుందరమైన లతను సరైన రీతిగా తీర్చిదిద్ది అందచందములుగా నిల్పేటువంటి శక్తి సామర్థ్యములు కల్గిన తోటమాలిగా వుండాలి అధ్యాపకుడు. ఎలాంటి మొక్కను ఎలాంటి రీతిగా మనమే తీర్చిదిద్దాలి అనేది ఒక తోటమాలికి మాత్రమే తెలుస్తుంది. అట్లు కాకుండా విలువైన అందమైన యీ పూలలతను యేదో ఒక ముండ్ల చెట్టునకు, ముండ్ల పొదలకు అందించుటకు ప్రయత్నించినప్పుడు దీని యొక్క అందము, దీని యొక్క విలువ కూడను వ్యర్థమవుతుంది. కనుక విద్యార్థులకు సక్రమమైన మార్గమును ప్రబోధించే నిమిత్తమై అధ్యాపకులు మొట్టమొదట ఆదర్శప్రాయులుగా నిలవాలి. అధ్యాపకులనగా యేమిటి ? తన పాఠ్యగ్రంథములందున్న విషయములను మాత్రమే బోధించటము కాదు. విద్యలచేత విద్యార్థి యే మాత్రము విలువనందుకోలేడు. ఈ చదువులతోబాటు నైతిక నడతలను, ఆధ్యాత్మిక తత్త్వమును దీనికి అతికించి బోధించటానికి ప్రయత్నించాలి. ఈ రెండూ లేకపోయిన కేవలము విద్యలలోనే విద్యార్థి రాణించలేడు. అనేక జన్మలనుండి కూడను తన చిత్తమునందు పెట్టుకున్న దుస్సంస్కారములు అతనిని బాధిస్తూ వుంటాయి. విద్యార్థి తన భావములనుగాని, తన వూహలనుగాని బయటపెట్టి చెప్పలేడు. అతని యొక్క భావములను, అతని యొక్క నడతలను గుర్తించి మనమే గమనించటానికి ప్రయత్నించాలి. విద్యార్థియందు అనంతమైన శక్తి వుంటున్నది. అట్టి శక్తిని సద్వినియోగ పరచే నిమిత్తమై అధ్యాపకుడు ఆ విద్యార్థికి తోడుగా వుంటుండాలి. మనము ఒక subjectను గూర్చి విద్యార్థికి బోధించే సమయములోపల యీ subject పైన యీ విద్యార్థి యొక్క ఆకర్షణ యే రీతిగా వున్నది, ఏ రీతిగా తాను లక్ష్యము చేస్తున్నాడు

125068903

అనే విషయాన్ని కూడను మనము గుర్తించాలి. నేను బోధించిన బోధలను యీ విద్యార్థి యింతవరకు అర్థము చేసుకున్నాడు అనే దానిని గుర్తించటానికి ప్రయత్నించాలి. కాని యీనాటి అధ్యాపకులు సహజంగా తమ డ్యూటీని తాను చేసుకు పోతున్నాడే గాని విద్యార్థుల యొక్క reaction యే విధముగా వుంటున్నదనే విషయము గుర్తించటానికి ప్రయత్నించటం లేదు. కనుక మొట్టమొదట విద్యార్థి యొక్క ఆశయమును, విద్యార్థి యొక్క అభీష్టమును, విద్యార్థి యొక్క ఇష్టాన్ని మనము కొంతవరకు గుర్తించటానికి ప్రయత్నించాలి. మనము ఒక పాఠమును బోధించిన తరువాత ఎంతవరకు అర్థము చేసుకున్నాడని అప్పటికప్పుడే కొన్ని ప్రశ్నలు వేసి తగిన జవాబులు తీసుకోవాలి. ఈనాటి విద్యార్థులు కూడను కేవలము ఆ పరీక్షలయందు ప్యాసై తన పట్టము నందుకొని వుద్యోగ నిమిత్తమై ప్రయత్నము చేసుకోటానికి పూనుకుంటాడు. ఒక డిగ్రీ తీసుకున్నంత మాత్రమున చాలదు. నిత్య జీవితము లోపల సత్యమైన భావములను యీ విద్యార్థి ఆచరణలో పెట్టాలి.

విద్యార్థికి అధ్యాపకునికి సన్నిహిత సంబంధ బాంధవ్యము యేర్పడాలి. అధ్యాపకులకు తమ తమ పుత్రులు కాను పుత్రులు కావచ్చును. ఐనప్పటికి వారి అభివృద్ధి వారి వున్నత స్థితిని మనము యే విధముగా ఆశిస్తున్నామో కోరుతున్నామో దానికి తగిన కృషి సలుపుతున్నామో అదే విధముగనే యీ ప్రేమ పుత్రులైన విద్యార్థి భవిష్యత్తును మనము దృష్టిలో పెట్టుకోవాలి. ముఖ్యముగా అధ్యాపకులు తమ పుత్రులను యే విధమైన తర్ఫీదును అభివృద్ధి చేసుకుంటున్నారు అనే దానిని మన విద్యార్థులు చాలా గుర్తిస్తూ వుంటారు. కనుక పాఠశాలయందు, సంస్థలయందు విద్యార్థులకు బోధించవలసిన విషయములన్నియు కూడను మొట్టమొదట యింటియందు తమ బిడ్డలకు బోధించటానికి ప్రయత్నించాలి. కామ పుత్రులైన తమ పుత్రులకే వుత్తమ భావాలు బోధించలేని ఆశక్తులైన అధ్యాపకులు మిగతా పుత్రులకు యే రీతిగా బోధించగలరు. విద్యార్థుల యొక్క తెలివితేటలు, మేధాశక్తి చాలా పెరిగిపోతున్నది. మన బిడ్డలపైన ఆ విద్యార్థుల దృష్టి ప్రసరిస్తుంటాది. మన ముందు నోరు తెరచి చెప్పలేరు కాని తమ బిడ్డలను ఆ రీతిగా పెట్టుకొని మమ్మల్ని ఆ రీతిగా వుండమని బోధించటానికి యే విధముగా అధికారము వున్నదని తమలో లోను వూహిస్తూ వుంటారు విద్యార్థులు. కనుక యీనాడు తమ బిడ్డలను చక్క చేసుకొని బయట బిడ్డలను కూడను చక్క చేయటానికి తగిన ప్రయత్నము చేయటమే సరియైన అధికారము అధ్యాపకులకు. బోధించే సమయమందే వారిని దృష్టిపెట్టి చూడటం కాదు. తదుపరి కూడను వారి ప్రవర్తన వారి నడత యే విధముగా వున్నదని మనము జాగ్రత్త పరచుకోవాలి. ఏదేదో మన వుద్యోగ నిమిత్తమై మనము వచ్చేసినాము వారి బాధ్యత నాకెందుకు అని మాత్రం ఎవరు అలక్ష్యం చేస్తారో వారు సరైన అధ్యాపకులు కాదు. నేను కూడా ఒక విద్యార్థిగా వుండేవాడని గుర్తించుకోవాలి. నేను విద్యార్థిగా వుంటున్నప్పుడు అధ్యాపకుల విషయములోపల నేను యే రీతిగా గమనిస్తూ విచారిస్తూ గుర్తిస్తూ వుండినానో అదే రీతిగా

125068904

ఏనాడు విద్యార్థి కూడను నీ విషయములో అంత గుర్తిస్తూ గమనిస్తూ వుంటాడనేది మనము మరువరాదు. విద్యార్థులు మన ఎదుటగా నోరు తెరచి చెప్పటం లేదని భావించుకోవచ్చును గాని వారి హృదయాలలో కూడ నీపైన ఈ విధమైన భావములు రాకూడదు. నీ విషయములో పరిపూర్ణమైన విశ్వాసము సాధించిన విద్యార్థులు నిన్ను ఎక్కడ వుండినప్పటికిని గౌరవిస్తూ వుంటారు. కానీ అట్లు నీవు ఆదర్శప్రాయుడుగా రూపొందకుండినప్పుడు నీ ఎదుట మాత్రమే గౌరవిస్తారు గాని నీ వెనుక నిన్ను యే మాత్రము గౌరవించలేరు. కనుక అధ్యాపకులు సర్వత్ర గౌరవనీయులుగా వుంటుండాలి. ఇట్టి గౌరవమును మనము అందుకోవలెనంటె మనము ఆచరణ రూపమైన ప్రబోధలు మనము చెయ్యాలి. ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు ఆదర్శప్రాయుడుగా రూపొందాలి. దేశమంతా విద్యార్థులపై ఆధారపడి వుంటున్నది. ఏ ఉద్యోగములో ప్రవేశించినప్పటికిని విద్య అవసరము. కనుక విద్యావిధానములో పెడమార్గము పట్టిన దేశమంతను పెడమార్గము పడుతుంది. కనుక అట్టి విద్యార్థులను తీర్చిదిద్దే నిమిత్తము మనము ఈ సంస్థను స్థాపించినాము గాని కేవలము ఎన్నో వందల యూనివర్సిటీలు వుండినప్పటికిని మనము దీని ప్రత్యేకముగా స్థాపించటములో అంతరార్థము యేమిటి.

అధ్యాపకులారా! ఈ దృష్టిని మీరు మనసు యందుంచుకొని మనది ఒక ప్రత్యేకమైన శిక్షణా మందిరముగా మీరు భావించాలి. విద్యార్థులనుండి మనము ఏ విధమైన ఫలితమును ఆశించటము లేదు. ఏతే ఉత్తమ ఆదర్శప్రాయులుగా రూపొందాలని ఆశిస్తున్నాము. మన యొక్క విద్యాసంస్థనుండి వెలువడిన విద్యార్థులు ఆదర్శమూర్తులుగా రూపొందాలి. ప్రపంచము కూడను మన విద్యాసంస్థపైన అనేక నేత్రములంతా పెట్టుకొని అంతా గమనిస్తున్నారు. కనుక మన అధ్యాపకులకు గౌరవము కావాలి. విద్యార్థులు వున్నత ఆదర్శ పురుషులుగా రూపొందాలి. విద్యార్థుల యొక్క భవిష్యత్తును, విద్యార్థుల యొక్క నడతను బట్టి అధ్యాపకులకు చక్కని గౌరవము వస్తుంది లేక అపకీర్తి వస్తుంది. కనుక విద్యార్థుల మంచి చెడ్డలన్ని అధ్యాపకుల యొక్క బోధలపైన ఆధారపడి వుంటున్నవి. ఇంతేకాక అధ్యాపకులు మన సంస్థలోపల ప్రత్యేకించి గమనించవలసిన విషయములుంటున్నాయి. క్లాసుకు యే విధముగా పిల్లలు అటెండ్ అవుతున్నారు క్లాసులో ఈ బోధల లోపల యే విధమైన [illegible] కలుగుతున్నది. ఈ చిన్న చిన్న విషయాలన్ని కూడను అత్యవసరముగా గమనించాలి. వారు శ్రద్ధాభక్తులతో గమనిస్తున్నారా లేక అలక్ష్యముతో మన పాఠములు వింటున్నారా అనే విషయములో కూడను మీరు జాగ్రత్తగా వుండాలి. ఆ విద్యార్థులకు అలక్ష్యము కలగటానికి కారణము యేమిటని మీరు యోచించాలి. మీ బోధనల చేత ఆ పిల్లల హృదయాలు రంజింపచేయటం లేదా యింకే విధమైన కారణము చేత వారు ఆవిధంగా వున్నారు. అనే విషయమును కూడను మీరు గమనించాలి. నీ సమయమును, నీ వ్యక్తిత్వమును చూచుకుంటె

ప్రయోజనము లేదు. నేను ఇక్కడ appoint కావటం ఎవరి కోసం. విద్యార్థుల కోసం. కనుక విద్యార్థుల యొక్క ప్రవర్తన, విద్యార్థుల యొక్క reaction దృష్టియందు వుంచుకోవాలి. వారికి వుపయోగకరముగను, వుల్లాస కరముగను, అనుకూలవంతముగను, ఆనందవంతముగను లేనటువంటి టీచింగ్ చేసి కోసము. కనుక పిల్లలకు యేమైనా అర్థము కాకపోతే రెండవ పర్యాయం అడిగి సరియైన అర్థమును మనము ప్రబోధించాలి. ప్రతి చిన్న విషయములో కూడను యీ discipline ను సమర్థంగా వూహించాలి. మీరు subjects లో మీరు అతి తెలివిన వారుగా వుండవచ్చును. మా subject లో యీ విద్యార్థి చాలా బాగుంటున్నాడని వూహించవచ్చును.

కానీ స్వామికి కూడను ఒక subject వుంటున్నది. స్వామి subject discipline. ఆ discipline లోపల సరైన మార్కులు లేకపోతే యింక ఏ subject లోపల marks వచ్చినప్పటికి యిది వుత్తమమైన డిగ్రీ కాదు. ఒక master maths master గా వుండవచ్చు. chemistry master గా వుండవచ్చు. యింకే విధమైన మాస్టర్ గా వుండవచ్చును. వారి వారి subjects ను మాత్రము వారు గుర్తించటానికి ప్రయత్నించ కూడదు. వారి subjects లోపల కొంతవరకు స్వామి subject చేర్చుకోవాలి. నా subject లో వినే వ్యక్తి స్వామి subject లో యే రీతిగా వున్నాడనేది గమనించాలి. తక్షణము ఆ subject లో వారు సరిగా ప్రవర్తించకుండా వుండినప్పుడు నా subject పైన concentration చేయటానికి ప్రయత్నించాలి. పిచ్చివాడా యీ subject యేదో లోకరీతిగా వస్తుంది. కాని discipline అనే subject జీవితానికే ఆధారమైనదని బోధించాలి. ఈ subject లోపల అధ్యాపకులు students యే విధంగా కూడను కించపరచటానికి ప్రయత్నించ కూడదు. అన్నింటియందు ఒక standard చక్కగా వుంటుండాలి. ఆ standard యేమైనా కొంతవరకు చలించినా యింక వుపయోగించి ప్రయోజనము లేదు. యీ విద్యలన్నియు. ఒక చిన్న ఉదాహరణము. పిల్లలకు ఒక పరీక్షపేపరు అందిస్తున్నాము. question paper M.A; M.Sc, M.Com లేక MBA యిలాంటి విద్యార్థులుంటారు. తన subject కి తగిన ప్రశ్నలుగా వున్నాయా తనకంటె యింకా తక్కువ అయినవిగా వున్నాయా అని కూడను మనము చక్కగా గుర్తించాలి. ఇప్పుడు M.com పిల్లలకు B.com questions యిస్తే వారు సులభముగా రాసేస్తారు. కనుక యింట్లో మంచి మార్కులు వచ్చాయనుకుంటే standard చాలా తక్కువ అయిపోయింది. కనుక M com పిల్లలకు M com subjects కు తగిన questions యివ్వాలి. కాని కొంతమంది టీచర్సు ఆ standards ని చక్కగా గమనించటం లేదు. ఆన్సరు మంచిగా వుండవచ్చును. ఆన్సరుకు తగిన మార్కులు మనం యివ్వవచ్చును. దానికి దానికి సరిగా వుంటున్నాయిగాని question మాత్రము తప్పుగా వుంటున్నది. దీని యొక్క standard యే మాత్రము కూడను మనము తగ్గించకూడదు. ఇంకా కొన్ని విషయములు. ఇప్పుడు మన విద్యాసంస్థలో మూడు semester గా వుంటున్నాయి.

మొదటి semesterలో 4 subjects తిరిగి 2nd semesterలో 4 subjects ఇస్తున్నాము. మరల 3rd semesterలో మరి 4 subjects ఇస్తున్నాము. ఇది యీనాటి పద్ధతి ఎలా వుందంటే semesters నిమిత్తమై చదువుతున్నారు. యీ 1st semester లోపల యేమి subject వుందో దానిని చక్కగా కంఠస్తము చేస్తారు. కాని 2nd semester కు వచ్చేటప్పటికి 1st semester subjects మర్చిపోతున్నారు. అక్కడ questions 2nd semester కి వేరేగా వుంటాయి. మరల 3rd semester వచ్చేటప్పటికి 2nd semester question answers మరచిపోతున్నారు. ఒక semester నుండి ఒక semester కి పోయేటప్పటికి questions, answers మరచిపోతుంటే యింక యీ పిల్లలు దేశమునకు యేమి వుపయోగపడతారు. కనుక యీ వుపాధ్యాయులు యేమి చేయాలంటే 2nd semester కి 3rd semester కి మధ్యలో 1st semester కి 2nd semester కి సంబంధించిన పరీక్ష పెట్టాలి. కానీ 3rd semester కి ముందుగా యీ మూడు semesters కి సంబంధించిన పేపరు కూడా ఒకటి ఇవ్వాలి. అప్పుడే పిల్లలు కూడను మూడింటిని తప్పనిసరిగా చదువుతారు. కనుక యీవిధమైన టెంట్లో పిల్లలకు చక్కగా standard తీసుకొని పోవాలి. ఈ విధముగా చాలామంది అధ్యాపకులు చేయటం లేదు. మీ అధ్యాపకులు కూడా యిది సరియా కాదాఅని చక్కగా యోచించవచ్చును. స్కైలు వుంది. నా వుద్దేశ్యమేమంటే ఒక semester నుండి మరొక semester కి వస్తే మొదటి semester మరచిపోకుండా వుండాలి. ఈ 12 subjects లోపల పిల్లలను చక్కని సర్తింపు రావాలి. 3rd semester లోపల ప్రశ్నేనారంటే 1st semester లో పాస్ కాలేని వారు 3rd semester లో యేవిధముగా pass కాగలరు. అంతే కాకుండా కొన్నికొన్ని ప్రశ్నలలోపల చాలామంది పిల్లలకు సరైన జవాబు తెలియకుండా వుంటుంది. ఇది కేవలము పిల్లల దోషము కాదు. ఒకే subject లోపల చాలామంది పిల్లలకు అర్థంకాలేదనే విషయం టీచరు గుర్తించుకోవాలి. ఆ subject teacher తప్పనిసరిగా ఆ విద్యార్థులకు సరైన రీతిలో అర్థమయ్యేటట్లు బోధించాలి. త్వరగా ముగించాలని అధ్యాపకులు చెప్తూపోతుంటే కుదరదు. సిలబస్ తక్కువైనా పరవాలేదు. కాని దానిని చక్కగా పిల్లలకు అర్థమయ్యేరీతిగా బోధించాలి. సిలబస్ త్వరలో పూర్తిచేస్తే యింక 4 నెలలు వుండే. కనుక నీ duty నీవు మాత్రం చేసుకుంటే ప్రయోజనం లేదు. నీ duty చెప్పటం మాత్రమే కాదు. చేయించాలి అదే నీ duty. మధ్యమధ్య slip test అంటూ పెడుతుంటారు. కానీ అది యిప్పుడు విస్మృతి చేసినట్లుగా కనుపిస్తున్నది. కాని slip test లో సరిగా రాకపోతే వారు ఎంతవరకు అర్థము చేసుకున్నారు ఎందుకోసం వారు సరిగా అర్థం చేసుకోలేదు అనే విషయము అధ్యాపకులు చాలా యోచించాలి. మీరు చెప్పటం తప్పిందా వారు వినటం తప్పిందా తనలో లోను సంప్రదించుకొని ఎవరి తప్పో గుర్తించటానికి ప్రయత్నించాలి.

ఇంతే కాకుండా మనము Question Bank ని పెట్టుకున్నాం. అదేదో కొత్తవింత పాతరోత అన్నట్లుగా Question Bank ప్రారంభంలో ఆరంభశూరత్వం

జరిగిపోయింది కాని యిప్పుడు తిరిగి దాని విషయము ఎవ్వరు ఎక్కువ యోచన చేయటంలేదు. కొత్త questions మనము యే మాత్రము develop చేయుటం లేదు. ఆ పాతవే మనము యిస్తున్నాము. ఆ పాత దానికే మార్పులు తెచ్చుకుంటున్నారు. పాస్ చేస్తున్నారు. ఇది చాలా పొరపాటు. కొత్త కొత్త విషయాలు గుర్తించి అధ్యాపకులు విద్యార్థులకు బోధించాలి. కనుక యీ కొత్తరకమైన మార్గమును అవలంబించటానికి ప్రయత్నించాలి. ఇంతే కాకుండా మరి కొన్ని విషయములు. పిల్లలకు కొన్ని రకములైన general knowledge develop చేయించాలి. మనము కొన్ని లక్షలు పెట్టి కొన్ని మేగజైన్సు అంటా తెప్పిస్తున్నాము. ఈ మేగజైన్సు వల్ల పిల్లలకు యేమైనా వుపయోగము వుంటుందా లేదా అనే విషయమును ఆయా ప్రొఫెసర్సు యోచించాలి. ఇప్పుడు ఒక విషయము. MBA పిల్లలు వుంటున్నారు. వీరు కొన్ని ప్రొజక్ట్సు సంబంధించిన కొన్ని కోర్సులలో వుంటున్నారు. ఈ Project కు సంబంధించిన కోర్సు మేగజైన్సు చదువుతే వారికి అర్థమవుతుంది. Text Books లో వుండిన దానికంటె మేగజైన్సులో పలు వారు ఎక్కువ అభివృద్ధి గావించుకోవచ్చును విచారణా శక్తిని. కాని ఆ మేగజైన్సు పిల్లలు చూస్తున్నారా లేదా అనేది అధ్యాపకులు గమనించేటం లేదు. ఈ మేగజైన్సులో వచ్చినది వీరు questions రూపములో యివ్వటము లేదు. తద్వారా వారు కేవలము ప్రొజక్ట్సులో వున్న తస్థితిని పొందటంలేదు. కనుక యీ అధ్యాపకులుగా వుండినవారు ప్రతి విషయమునందు కూడను చాలా జాగ్రత్తగా వుండి మేగజైన్సు చదువుతున్నారా లేదా గమనించాలి. మన లైబ్రరీలో వున్న గ్రంథాలు ఎక్కడా లేవు. అన్ని నూతనమైన గ్రంథములు. చాలా అవసరమైన గ్రంథములు వున్నాయి. కాని పిల్లలు వాటిని తెరచి చూడటం లేదు. అసలు టీచర్సు కూడను ఎట్లా వున్నాయి ఏమి వున్నాయి అని చూడటం లేదు. నిజముగా వారు చూస్తే Indian Institute of Science కి పోయి పుస్తకాలు తెచ్చుకో అని బోధిస్తారు? వారు ఎందుకు బయటకు పోవాలి. వారు నిజముగా శ్రద్ధ తీసుకుని, కాలము తీసుకుని చక్కగా ఏవి బుక్కులు వుంటున్నాయో యే యే రీతిగా బోధించాలి అనే విచారణాశక్తి వారికి తక్కువగా వుంటున్నది. మనకు అవసరమైనవి యేమైనా తెచ్చుకోండి నేను యే మాత్రము అభ్యంతరము చెప్పను. ఉన్నదానిని అలక్ష్యము చేస్తున్నారు. అదే ఒక పెద్ద కష్టము. మొన్న పోయిన గురువారము కూడా చెప్పాను. మానవుని అశాంతికి మూలకారణము ఏమిటని. ఉన్న దానిని అనుభవించటము లేదు. లేని దానికోసం నిరాశపడుతున్నాడు. ఈ రెండింటి వల్లనే వారు అశాంతిని పొందుతున్నారు. కనుక లేని దానిని ఆశించటము ఎందుకు. ఉన్న దానిని లక్ష్యము చేయి. నీ లైబ్రరీ లోపల నీకు కావలసిన గ్రంథాలంతా వున్నాయి. చదవండి. కాలము ఎందుకు వ్యర్థము చెయ్యాలి. ఫలాని ఫలాని బుక్సు చదవవాలని అధ్యాపకులు వారిని శాసించాలి. కేవలము టైము లేనప్పుడు, క్లాసు లేనప్పుడు లైబ్రరీకి పోయి కూర్చోండి. లైబ్రరీకి పోయి యేమి చెయ్యాలి? ఫలాని books చదవండి

అని అధ్యాపకుడు తమ తమ subjects కు సంబంధించిన books పేర్లు వారికి చెప్పాలి. వారి రెండవ దినము question గా వెయ్యాలి. ఏ బుక్ చదివావు అని ఆ books లో వున్న questions వేస్తే అప్పుడు వాడు చదివాడా లేదా అని గుర్తించుకోవచ్చు.

నిజంగా మనలో వుండవలసిన దేమంటే విద్యార్థులను ఎక్కువ అభివృద్ధి చేసే భావాలు మనలో రావాలి. ఆ భావమే వుంటే ఎంతవరకునైనా మీరు బాగుపడతారు. మన యీ విద్యాసంస్థనుండి ఆదర్శవంతులైన విద్యార్థులను మనం బయటకు పంపాలి. అనే ప్రతిజ్ఞ వారిలో వుండాలి. ఇంతే కాకుండా కొంతమంది PhD scholars వుంటారు. వారికోసమయినా ఏరీతిగా ఏ subject పైన మనం guide చెయ్యాలి అనే విషయం కూడా మీరు గుర్తించుకొని ఒక time table పెట్టుకోవాలి. ఈ time table యేమాత్రం లేదు. ఎప్పుడో వచ్చే student అయితే ఆ తర్వాత రా శో అనేది ఒక time ఇచ్చేది దానిలో యేవో కొన్ని మాత్రమే answers చేసేది. ఈ విధంగా వుంటే వారు సకాలంలో యీ Ph.D చేయలేరు. ఒక time table ప్రతి దానికి కూడను మనం ఒక నిర్ణయం చేసుకోవాలి. PhD scholars కి ఒక time table for General classes కి అలా ఒక time table అని యీరీతంగా పెట్టుకుంటే చక్కగా గడియారానికి కీ ఇచ్చినట్లు చక్కగా టక్ టక్ అని పోయి మన పనులు చేయవచ్చు. మన ఇష్టాయిష్టాలపై మనం ఆధారపడుతున్నాము కాని ఒక విధమైన శాసనం మనం ఆచరించటం లేదు. కనుక మన సంస్థలో యీ విధంగా ఒక సిస్టమేటిక్ గా మనం పని చేయాలి. ఒక విధమైన కాలనిర్ణయాన్ని మనం యేమాత్రం నియమించుకో కూడదు. పిల్లలు ఎప్పుడొచ్చి అడిగినా దానికి జవాబు ఇవ్వటానికి మనం సిద్ధంగా వుండాలి. కారణమేమనగా ఒక్కొక్క సమయంలో ఒక్కొక్క విద్యార్థికి యేవో doubts వస్తాయి. ఆ doubt వచ్చినప్పుడే అధ్యాపకుని అడిగి అది నివారణ చేసుకోవాలి. మరికొంచెం కాలమిచ్చేటప్పటికి ఆ doubts వారు మరచిపోతారు. మరల క్రొత్త doubts అంతా వారికి వస్తూ వుంటాయి. ఇది బాల్యము. ఇది సహజము వారికి. కాని వారిపైన శ్రద్ధ భక్తులు పెట్టి అధ్యాపకులే దానికి సరైన జాగ్రత్త చూపించాలి.

అధ్యాపకులారా!. ఇందులో వుండిన అధ్యాపకులందరు మంచివారే. అయినా తెలియకుండా కొన్ని కొన్ని పొరపాట్లు జరిగిపోతూ వుంటాయి. కొంత శాంతము వహించి, అధికమైనటైము అయినప్పటికి నేను ఎక్కువ టైము క్లాసెస్ తీసుకుంటున్నాననే దుర్భావం మీనలో రాకుండా ఇది నా కర్తవ్యమనే రీతిగా ఆచరించాలి. వారానికి 20 గంటలు 25 గంటలు తీసుకుంటున్నాను. అనే యీ ప్రశ్నలే రాకూడదు. అధ్యాపకునికి. అధ్యాపకుడు ఎందుకోసం వుండాలి? విద్యార్థులకు సరైన రీతిలో బోధించుటకు. ఇతర బయట విద్యాసంస్థలలో యీ విధమైన కట్టుబాట్లు వుంటున్నాయి నిజమే. మీరు అన్ని త్యాగం చేసి యీ విద్యాసంస్థలో ప్రవేశించారు. ఇక్కడ కూడను యీ విధమైన త్యాగం జరగాలి. ఏ నిముషంలో అయినా విద్యార్థులను ఆదుకునే రీతిలో అధ్యాపకులు వుండాలి. not now not now అని చెప్పిపోకూడ

దు. ఇది అధ్యాపకుడు చెప్పవలసిన answers కాదు. నీవు గురు స్థానంలో వుంటున్నావు. వాడు శిష్యుని స్థానంలో వుంటున్నాడు. ఇదే తత్ త్వం. తత్ అనేది వున్నత స్థానంలో వుంది. త్వం అనేది క్రింది స్థాయిలో వుంది. త్వం స్థానములో questions వేస్తాడు. తత్ స్థానము నుండి answers ఇవ్వాలి. అదే తత్ త్వం అని తెలేది. ఇదే గురువు యొక్క ప్రబోధము. ఇదే ఉపనిషత్తుల యొక్క బోధ. ఉప అనగా సమీపము. ని అనగా క్రింద షత్ అనగా కూర్చో. అధ్యాపకుని క్రింద కూర్చోమని బోధించింది. క్రింద అనగా అధ్యాపకుడు కుర్చీపైన పిల్లవాడు క్రింద కూర్చోవటం కాదు. ఉన్నత స్థాయిలో నీవు కూర్చో. వినే స్థాయిలో student కూర్చుంటాడు. ఎత్తైన స్థానంలో అధ్యాపకుడు వుండాలి. అదే వున్నతమైనదని పెట్టారు. కుర్చీపైన క్రింద కూర్చోటం కాదు. Questions వేసే వాడు క్రింద వాడు. Answers చెప్పే వాడు పై వాడు. కనుక వున్నతమైన స్థాయిలో వున్న అధ్యాపకుడు answers ఇవ్వటానికి ఎప్పుడు కూడా రెడీగా వుండాలి. కాని తెలిసి కూడా దీనికి తగిన వుత్సాహ ప్రోత్సాహములు ఇవ్వలేక పోతున్నారు. బోధించే సమయంలో అనవసరమైన మాటలకు యే మాత్రం అవకాశం ఇవ్వరాదు. నీ subject గురించి క్లాసులో ఒక్క నిముషం కూడా వృథా కాకుండా చూసుకోవాలి. ఆ యొక్క subject కి సంబంధించిన class 40 mts వుంటుంది. ఈ 40 mts లో 20 mts తమ స్వవిషయాలే చెప్పుకుంటూ కూర్చుంటారు కొంత మంది. నేనింత మంది పిల్లలను బోధించాను అని ఇన్ని పిల్లలున్నందుకు. ఈ విధంగా ఒక్క క్షణం కూడా వృథా చేయ కూడదు. కనుక ఎవరు తమ స్వవిషయాలు యే మాత్రం టీచింగులో ప్రవేశపెట్ట కూడదు. నీ యొక్క గొప్పతనమే నీ teaching లో వుపయోగపెట్టు. ఈ విషయం కూడా అధ్యాపకులు చక్కగా గుర్తించాలి. ఒక్కొక్క క్లాసు 40 mts లేక 45 mts వుంటుంది. దానిలో అనవసరం విషయాలు చెప్పి కాలం వ్యర్థము చేయరాదు. ఇంకేదైనా చర్చించవలసిన విషయం వుంటే క్లాసులో మీరు చర్చించుడి. ఏ నిముషానికి ఏ విధమైన సందేహము వుందో అతన్ని నీ రూముకి పిల్చి మాట్లాడు. Individual doubts కోసం నీవు క్లాసులో మాట్లాడితే మిగతా పిల్లలకి కాలం వ్యర్థమై పోతుంది. ఈ విధంగా కాలం అధికంగా తీసుకుని అర్థం కాని పిల్లలుంటే వారికి చక్కగా వివరించి బోధించవచ్చు. కనుక ప్రతి విషయంలో తమ తమ స్వంత బిడ్డలవలె భావించి వీరిని సరైన రీతిలో తర్చిదిద్దినప్పుడే మన యొక్క Institute విషయం కాని పిల్లల ఘనతగాని వీరి యొక్క విశాల భావం గాని జగత్ వ్యాప్తి కాగలదు.

ఇంకా కొంత మంది అధ్యాపకులు వారికేమైనా అవసరం విషయాలలో పల రిజిస్ట్రార్, VC లకు chits పంపిస్తుంటారు. కేవలం పంపటం మాత్రమే వారి కర్తవ్యం కాదు. రెండవ దినం reply కోసం సిద్ధంగా వుండాలి. Reply రాకపోతే వత్తిడి చేయండి తప్పులేదు. కాని అధ్యాపకులు అలా చేయటం లేదు. ఇది weakness యొక్క లక్షణము. మీ కర్తవ్యానికి విరుద్ధమైనది. దీనికెందుకు జవాబు రాలేదు. సార్! దీనికి జవాబు ఇవ్వాలి. ఇది నాకు అవసరము అని వత్తిడి చేయాలి. అది మీ కర్తవ్యము. రెండు

వారంక్రితం రిజిష్ట్రారుకి నేను జవాబు వ్రాసాను స్వామీ అంటే ప్రయోజనం ఏమిటి? కేవలం రిజిష్ట్రారు జవాబిచ్చేదనే చూస్తాముగాని నీ వత్తిడి ఎంతమాత్రం వుంది. నువ్వు కూడను సక్రమంగా అనుసరించాలి. అప్పుడే పైవారు కూడను దానికి తగిన రీతిలో సిద్ధంగావుంటారు. మీద మీద వత్తిడి తెచ్చి పిల్లల క్షేమం కోసం ఎక్కువగా పాటుపడాలి.

అధ్యాపకులారా! ఇవన్నీ మొత్తం మీద మీకు పిల్లలకు మధ్యన సంబంధము ఎక్కువ అవాలి. మీ గౌరవ ప్రతిష్ఠలు, విద్యార్థి యొక్క శక్తి సామర్థ్యములు లోకమునకు వెల్లడి చెయ్యాలి. ఒక చిన్న ఉదాహరణ. నిన్నటి దినం విశ్వనాథ్. అనే పిల్లవానికి వైవా జరిగింది. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ నుండి ఒక ప్రొఫెసర్ వచ్చాడు. ఈ వైవా సంతృప్తిగా జరిగింది. ఈ వైవా విషయంలో Indian Institute నుండి వచ్చిన ప్రొఫెసర్ ఎంతో ఆనందించాడు. చాలా బాగా answers చేశావన్నాడు. ఈ answers చేయటానికి కారణము ప్రొఫెసర్, విద్యార్థి యొక్క శక్తి సామర్థ్యము రెండూ కూడి వుండినప్పుడే ఇది సరైన రీతిలో వుంటుంది. పిల్లవాడు సరిగ్గా answers ఇవ్వటము వలన ఎవరికి వచ్చింది గౌరవము? అధ్యాపకునికి వచ్చింది. నిజంగా వాడు సరిగా జవాబు ఇవ్వకుండా పోతే అధ్యాపకుని ఏమిటయ్యా ఇలాంటి పిచ్చి అధ్యాపకులంతా వున్నారు - అని తన మనసులో దుర్భావం రావచ్చును. కాని కొంతమంది అధ్యాపకులు సక్రమంగా బోధించకుండా పిల్లవానిపై దోషములు వేస్తూ వుంటారు. ఇది సరియైన జవాబు కాదు. ఆ పిల్లవానిపై దోషము వేయటం తమ దోషమే. ఎవరు ఇంకొకరిపై దోషం వేస్తారు? ఆడేది చేతకానప్పుడు డోలువానిపై అరుస్తారుట. విద్యార్థులపైన దోషం వేయటం యేమాత్రం సమంజసంకాదు. కాని ఆరకమైన స్థితికి తేసుకురా. నీవు వత్తిడి చేస్తే ఆ పిల్లవాడు తప్పక అభివృద్ధి రాగలడు. తాను చదవాలని, అభివృద్ధిలోకి రావాలని ఈ PhD లో చేరాడు కాని ఇష్టమే లేకపోతే PhD లో చేరేవుండడు. అతని hopes కు యేదో కొంత భంగము కలిగింది. కనుకనే అతనికి డిప్రషన్ ప్రారంభమైంది. తిరిగి నీవు పునరుద్ధరింప చేయాలి ఇంటరెస్టును. అప్పుడే ఆ పిల్లవాడు గొప్ప ఉత్సాహ ప్రోత్సాహములతో అభివృద్ధికి రాగలడు. కనుక అధ్యాపకులు తమ యొక్క కాలమును, కర్మను, కర్తవ్యమును చక్కగా నిర్వర్తించాలి. విద్యార్థులకు క్లాసులో ఎక్కువగా మాట్లాడ కూడదని చెప్పాలి. subject గురించి మాత్రమే discuss చేయాలి. అనవసర విషయాలు మాట్లాడ రాదు. క్లాసులయందు మాత్రమే కాదు బజారులందు, హోటల్లలో కాని ఎక్కడ సంచరించినా మాటలకవకాశము ఇవ్వకూడదు. పిల్లలకు బోధించినప్పుడు, మనము కూడా ఇంటినుండి కాలేజీకి వచ్చే సమయంలో ఒకరితో ఒకరు మాట్లాడ కూడదు. నీకు అవసరమైతే నీ క్వార్టర్సులో నీవు మాట్లాడు. నీ guest room లో నీవు మాట్లాడు. కనుక మనం వారికి చెప్పి మనం చేయకుండా పోవటం వల్ల పిల్లలు మనలను గౌరవించరు. మనలను సరియైన రీతిలో గౌరవించాలని ఆశించినప్పుడు మొదట పిల్లలకు చెప్పింది

12506891141

మనం ఆచరణలో పెట్టాలి. తాను ఆచరించి పిల్లలకు చెప్పాలి.
అధ్యాపకులారా! కేవలం బయటి సంస్థల వలె కాకుండా యీ సంస్థను
ఒక ప్రత్యేక సంస్థగా మీరు గుర్తించండి. ఎక్కడైనా camp పోయినా, మీరు బెంగుళూరు
పోయినా మన పిల్లలు ఏ రీతిగా behave చేస్తున్నారు, discipline ఎంతవరకు
follow చేస్తున్నారు, ఏవిధంగా నటిస్తున్నారు యీ మూడింటిని మాత్రం తీసుకోవాలి.
discipline, behaviour, manners యీ మూడు ముఖ్యమైన subjects.
అలాంటి చోట్లో మనకంటికి కనుపించినప్పుడు లేక దానిని సరైన రీతిగా చెవులకు వి
న్నప్పుడు తక్షణమే దానిపై చర్య తీసుకోవాలి. కాని ఆ విధంగా action తీసుకోటం
లేదు. ఇది కేవలము అధ్యాపకుల యొక్క దోషమే. ఎక్కడైనా మనం camps
కి పోయినప్పుడు మన పిల్లలు యే రీతిగా వుంటున్నారు. ఏ రీతిగా ఆదర్శముగా ప్రవ
ర్తిస్తున్నారు అనే దృష్టి నంటూ పెట్టుకోవాలి. ఇంకొకటి. కొన్ని కొన్ని subjects లో పల
visiting professors అని తెప్పించుకుంటున్నాము. ఈ visiting professors ని
తెచ్చుకొనే చోట్లో మన V-C. Registrar కూడను కొంచెం యోచించాలి. కేవలము
subjects ను గురించి చెప్పటానికే వస్తున్నారా లేక యింకేమైనా special గా చెప్పటానికి వస్తు
న్నారా? subject గురించి చెప్పటానికైతే వారు అక్కర లేదు మనకు. దానిలో యింకేమై
నా special lessons వుంటే మనము పిలువవచ్చు. ఆ వచ్చే వ్యక్తులను మొట్టమొదట
మనము గుర్తించాలి. మన వాతావరణమునకు, మన పిల్లల behaviour కు, మన పిల్ల
ల discipline కు అనుగుణమైన వారుగా వస్తున్నారా లేదా చూడాలి. అట్లు లేని వారు
వస్తే తిరిగి తన గౌరవమును తానే పాడుచేసుకొని పోతాడు. కనుక మనకు యిష్టంగా వుం
టుంటే మన యిష్టమును అనుసరించే వారిని యిక్కడకు పిలిపించాలి గాని లేని వారిని
మనము పిలిపించకూడదు. కొంతమంది వస్తుంటారు. పిచ్చి పిచ్చి గలుపు hair
బుష్ కోట్లుం టా వేసుకుని. మన సంస్థకు వస్తున్నారంటే వారికి కూడా కొంత respect
వుండాలి. అది వారిలో ఒక manners గా చూచుకోవాలి. అది గుర్తించటం లేదు.
ఆ విధమైన వేషాలతో వస్తారు. మన పిల్లలకు ఒక విధమైన దృష్టి మార్పు చెందుతుంది.
ప్రొఫెసర్లు యిట్లా వుంటే మేము ఎందుకు యిట్లా వుండకూడదు అని ఒక భావము రావ
చ్చు. బెంగుళూరు లో ప్రొజక్ట్ లోపల ఒక విషయము జరిగింది. వాడు గొప్పవాడు
కావచ్చు. గొప్ప experience వున్న వ్యక్తి కావచ్చు. గొప్ప తెలివితేటలలో బోధించే
వ్యక్తి కావచ్చు. కాని మన పిల్లల యొక్క వాతావరణమునకు విరుద్ధముగా వుంటే
వారిలో మనము యే మాత్రము allow చేయకూడదు. చెప్పటము great వుండవచ్చు
ఆ greatness behaviour లో వుండాలి కదా. మంచి తీయని పాయసము ఒక పాత్ర
లో పోశాము. పది రంధ్రములలో కారుతుంటే యే రంధ్రములో కారుతున్నా తీయదన
మే రావాలి. నిజంగా great వాడైతే behaviour లోను greatness చూపించాలి -

1250689124

కనుక యిలాంటి qualities మనకు అక్కర లేదు. మనకు అవసరమైనవాటిల్లో మన వాతా
వరణము యేమాత్రము కూడను చెరపకుండా వున్నవాటిని ఇక్కడను adapt చేయా
లి. ఇలాంటి దానిని అధ్యాపకులు కొంతవరకు గుర్తించాలి. వాటిని అడగాలి. ఇలాంటివారు
ఎల్లవుంటారు. వీరు సరియైనవారా కాదా అని గుర్తించుకొని కాలము తీసుకొని వాటిని
adopt చేయండి తప్పులేదు. మన పిల్లలందరికి చెప్తాను. నాయనా నీ ముఖము
కూడను చక్కగా పూర్ణచంద్రుని వలె ప్రకాశిస్తూ వుండాలని. మనలో వున్న qualities
మన ముఖములో తేజస్సుగా రూపొందుతుంది. లోకములో కొన్నికొన్ని రూపములు వి
రుద్ధముగా వుంటుంటాయి. ఈనాడు ఆధునిక విద్యావిధానము లోపల కొన్ని అనర్థములు
కూడను అర్థమైన విగను లేక దోషములు కూడను మంచి గుణములుగాను రూపొందు
తూ వస్తున్నాయి. కొంతమందికి ముఖములో యేవో కొన్నికొన్ని దోషములుగా వుంటుం
టే అలాంటి వారంతా మీసాలు గడ్డాలు పెంచుకుంటారు. స్ఫోటకమో, మొట్ట సొట్ట
నో యింకే విధమైనటువంటివో అప్పుడు వారు దానిని cover చేసుకునే కొరకని
యివన్నీ పెంచుకుంటారు. కాని అది ఎవ్వరికీ చెప్పరు. అది ఒక ఫ్యాషన్ అనుకొని యీ
scientists అందరు గడ్డాలు పెంచుకుంటారు. దీన్ని మనము blindగా అనుసరించటము
ఎంత blind చూడండి.

ఒకానొక సమయము లోపల నేను 15 సంవత్సరములకు పూర్వము
Indian Institute of Science లో డైరక్టరుగా వున్నాడు భగవంతం; అప్పుడు నేను వా
రింటిలో వుండినాను. శ్రీ CV Raman వచ్చాడు. ఆయన యించుమించు ప్రతివార
ము బయట దేశములకు పోయేవాడు. ఒకతూరి రష్యాపోయి వచ్చాడు. ఏమి రామన్ ఎ
లా వుంటున్నది రష్యాలోపల వాతావరణము, మీ సైన్సు development యే విధంగా వుం
టున్నది అని అడిగాను. స్వామీ! యీ తూరి రష్యాపోయినప్పుడు చాలామంది ఋషులను
చూస్తిని అన్నాడు. ఏమి రష్యాలో ఏమిటి ఋషులు రావటము యేమిటి యిదంతా చాలా
విచిత్రముగా వుందే అని నేనన్నాను. మా సైంటిస్టులంతా పెద్దపెద్ద గడ్డాలు అంతా పెంచే
శారు. పెద్ద పెద్ద గోళ్లంతా పెంచేశారు చాలా dirtyగా వున్నారన్నాడు. దానికి కారణం
యేమని అడిగాను. అక్కడ యేదో బాంబు పరిశోధనలు సల్పారు. ఆగాలికి అందరి
ముఖములపైనా బొబ్బల్సు మాదిరి వచ్చాయట. తద్వారా అందరు shave చేసుకోటా
నికి బాధ అయింది. అందరూ గడ్డాలు పెంచారట. ఇది తమ అనుకూలం కోసం పెం
చారుగాని fashion కోసం పెంచినది కాదు. C.V. Raman మహా తెలివితేటలు
కల్గినవాడు గొప్ప సైంటిస్టు అయినప్పటికిని తనలో వుండిన discipline మాత్రము
చాలాగొప్పది. అలాంటిది మనము ఆదర్శముగా తీసుకోవాలి. ఒక చిన్న ఉదాహరణ
చెబుతున్నాను. విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఉన్నతమైన ఆదర్శములను గురించి. ఒ
కప్రాజక్టు లోపల చిన్న చిన్న పనులకంతా కావలసి వచ్చి పేపరులో ఎడ్వర్టైజ్

చేశారు. I.I.Sc లో అందరు చాలామంది అప్లికేషన్లు వేసుకున్నారు పాపం. ఒకబీదవి
ద్యార్థి కూడను అప్లికేషన్ వేసుకున్నాడు. దాంట్లో యేమి వ్రాసారు ఛార్జీలు మాత్రమం
మేము యిస్తాము కానీ మిగలావి మీరు చూచుకోవాలి లాడ్జింగు, బోర్డింగు మాకు సంబం
ధము లేదు అన్నారు. ఒక పిల్లవాడు ఏదో కష్టపడ్డాడు ఛార్జీలు తీసుకున్నాడు కష్టప
డ్డాడు. వచ్చేశాడు. పై మేడ మీద యింటర్వ్యూ జరుగుతున్నది. నేను వరండాలో కూర్చున్నా
ను. యీ పిల్లలందరు పైకి పోతున్నారు వస్తున్నారు. యీ పిల్లవాడు పోయినాడు. ఏతో
భయమైందో లేక నెర్వస్ నెస్ వచ్చిందో జవాబు సరిగా చెప్పలేక పోయాడు పాపం.
ఈ యింటర్వ్యూ లోపల జవాబులు చెప్పకుండా వుండనంత మాత్రమున వారు
useless fellows అని మనము భావించరాదు. ఆ సమయములోపల ఏవిధమైన మా
ర్పు కలిగిందో పాపం. కాని చాలా మంది ఉత్తమ భావములు కల విద్యార్థులు వుంటారు.
నీవు అడిగిన questions కు సమాధానము చెప్పనంత మాత్రమున వాడేమి పనికిరాని
వాడని భావించరాదు. నీవు work లోపల కొంతకాలము వానిని ప్రవేశపెట్టు. ఏరీతిగా
చేస్తాడో చూడు. అది నేను ముందుగానే భగవంతమునకు చెప్పాను. సరే ఆపిల్లవానికి
స్థానము లేదని వెళ్ళిపొమ్మన్నాడు CV Raman. అతను పనిలోపల చాలా strict.
దయ లోపల చాలా దయ. discipline లో గొప్ప discipline. ఈ మూడింటియం
దు చాలా గొప్పవాడే. సరే ఆపిల్లవానిని వెళ్ళమని చెప్పాడు. క్రిందవున్న సెక్రటరీని పిలచి
యీపిల్లవానికి ఎంత ఛార్జి అయింది అంత యిచ్చి పంపించమన్నాడు. ఆయన పది
రూపాయలు యిచ్చాడు. కాని ఆ పిల్లవాడు కరెక్టుగా చూచుకున్నాడు. 7-50 అయింది.
ఇంక 2-50 వుంది. తిరిగి ఆరెండున్నర రూపాయలు చేతిలో పట్టుకొని వరండాలో కాచ
భాగంలో నుంచొని వున్నాడు. ఇంటర్వ్యూలంతా అయిపోయేటప్పటికి CV Raman
క్రిందికి దిగాడు. వచ్చే టర్నింగులోపల తలుపు దగ్గర ఆ పిల్లవాడు నుంచున్నాడు. ఈ
యింటర్వ్యూలు చేసిన వ్యక్తులకు కొంచెం విసుగు పుట్టింది పాపం. restless గా వుంటా
రు పాపం. ఆ సమయంలో CV Raman అతనిని చూస్తే చాలా కోపం వచ్చింది. నీకు
లేదని చెప్పాను ఎందుకు యింకా కూర్చున్నావని గట్టిగా అరచి get out అన్నాడు. కాదు
సర్ నాకు రెండున్నర రూపాయలు ఎక్కువ యిచ్చారు దానిని వెనుకకు యివ్వటంకోసం
కాచుకున్నాను. ఆ విధంగా నెమ్మదిగా పిల్లవాడు చెప్పేటప్పటికి CV Raman
కండ్లలో నీరు కారినాయి. ఆ పిల్లవానిని దగ్గరకు పిలిచాడు. ఇలాంటి సత్యవంతుడు
నాకు లభించాలి. నాయనా! రేపటి దినము నీకు appointment orders యిస్తా
ను రమ్మన్నాడు. చూడండి యిలాంటి సత్యమార్గము ననుసరించిన వానికి యింట
ర్వ్యూలో జవాబులు సరిగా చెప్పక పోయినప్పటికి appointment orders వచ్చిం
ది. యీ CV Raman రాక పూర్వము నేను ఆపిల్లవానికి చెబుతున్నాను. అది కేవల
ము ఆ పిల్లవాని తెలివితేటలు కాదు. నేను ఎంతైంది ఖర్చు అన్నాను. ఏడున్నర రూ

పోయుర్రింది అన్నాడు. నీకెంత యిచ్చారు అన్నాను. నాకు పది రూపాయలు యిచ్చారు. ఆ రెండున్నర రూపాయలు వానికి యిచ్చేయి నీకు ఉద్యోగము వస్తుంది అన్నాను. ఆమాట CV Raman చెప్పేటప్పటికి పరుగెత్తి వచ్చి ఆ పిల్లవాడు నా కాళ్లపై పడ్డాడు. స్వామి యొక్క ఆజ్ఞ ఎంతగొప్ప ఫలితమునందించింది అన్నాడు. అప్పటినుంచి స్వామి యేది చెబితే అది చేస్తాను అనేవాడు. ఆ ప్రాజెక్టు అయిపోయినా కూడను అందులో permanent ఉద్యోగము వచ్చేసింది. ప్రాజెక్టు వారంతా ఒకటి రెండు సంవత్సరములు ఉద్యోగము ఇస్తారు తరువాత యివ్వరు. కనుక అధ్యాపకులు ఏ రీతిగా వుండాలంటే కొంతమంది ప్రొఫెసర్లు వస్తారు. వారు అడిగిన ప్రశ్నలకు సరిగా జవాబులివ్వలేదు అన్నంత మాత్రమున వాడు కేవలము తెలివితేటలు లేనివానిగా మనము భావించరాదు. కొంతవరకు బలహీనత రావచ్చును. ఆ సమయమునకు జ్ఞాపకము రాకుండా పోవచ్చును. అంత మాత్రము చేత వ్యర్థునిగా భావించరాదు. శాంతముగా వుండి వారికి తగిన ఉత్సాహ ప్రోత్సాహములనందించటానికి ప్రయత్నించాలి.

అధ్యాపకులారా! ముఖ్యముగా యీనాడు చెప్పవలసినది యేమంటే discipline కి తగినట్లుగా పిల్లలను తీర్చి దిద్దాలి. నేను యీ విద్యా విధానములోపల ఊరికే వుండి విద్యాసంస్థను స్థాపించలేదు. ఈ విద్యార్థులు వూరికే యిక్కడకు రమ్మంటే రారు. తల్లిదండ్రులు పంపరు. ఈ విద్యపైన ఆకర్షణ చూపించి వారిని ఎట్లైనా దగ్గరకు తెప్పించుకొని వారిద్వారా లోకమునకు మేలుగ చెయ్యాలని ఉద్దేశ్యముతో నేనేను యీ విద్యాసంస్థలు స్థాపించాను. కనుక యీనాడు యువకులంతా మార్పుచెందుతే దేశములో మార్పు చెందుతుంది. కనుక యీ యువకుల లోపల ఎక్కువ కాలమును వినియోగపెట్టి వారిని సరియైన మార్గములో ప్రవర్తింపచేయటానికి తగిన కృషి చేయాలి. మీరు కేవలము subject పైన మాత్రమే concentrate చేయకూడదు. యీ concentration విద్యార్థుల యొక్క ప్రవర్తనపైన ఎక్కువగా చేయాలి. బయట ఎట్లావున్నారు. క్లాసులో ఎట్లా వుంటున్నారు. వరండాలో ఎట్లా వుంటున్నారు. హాస్టల్లో ఎట్లా వుంటున్నారు. ఇవన్నీ సమన్వయముగా స్వీకరించుకోవాలి. ఈ విధమైన awareness అధ్యాపకులలోపల ప్రవేశించాలి. అంతేకాకుండా స్వామి యొక్క యిష్టము ఏది మీరు గుర్తించుకుంటారో దానిని నిత్యజీవితములో ప్రవేశపెట్టాలి. ఒక చిన్న ఉదాహరణము. నా ఉద్దేశ్యము ఏమంటే యెవ్వరైనా ఒక discipline కి విరుద్ధముగా జరిగిందంటే నేను ఓర్చుకోలేను. ఏమైనా నేను యిస్తాను. ఏమైనా చేస్తాను. కారణం ఏమంటే మన విద్యాసంస్థపైన ప్రపంచములో సహస్ర నేత్రాలతో వుంటున్నది. ఒక వ్యక్తి వల్ల institute కి చెడ్డపేరు రాకూడదు. మనలో దోషము వుంటే చెడ్డపేరు వచ్చినా మనము యేమాత్రం యిది చేయనక్కరలేదు. లేనిదానికి దోషము ఎందుకు మనం తెప్పించుకోవాలి. ఒక చిన్న ఉదాహరణము. — నేను ఏమనుకోను. ఇది ఉదాహరణము క్రిందనే చెబుతున్నాను. ప్రైమరీ స్కూలు లోపల

తన బిడ్డలు చదువుతున్నారు. మొన్న హాలీడేస్ లోపల ఇంటికి తీసుకు వెళ్ళారు. స్వామి ఆదర్శములు, స్వామి ఆశయములు ఎలాంటివని వాళ్ళకు తెలుసు. తనకుమారునికి తాను కూడను స్వామి అంత జుట్టును పెట్టుకొని వచ్చేశాడు. కేవలము స్కూలులోవున్నంతసేపు ఈ విధంగా బయటకు వస్తే పాడు చేసి పెడుతున్నవు నీవు అని బాగా తిట్టాను. తన బిడ్డలనే తాను పాడుచేస్తే స్వామి ఆశయములు తెలిసినవాడను ఇంక ఇతరులను యే రీతిగా బాగు చేయగలడు ఇలాంటి అధ్యాపకుడు. నేను అప్పుడే పిల్చి చెప్పాను ఏమి టైఫాయిడ్ జ్వరం వచ్చిందా ఇంకేమైనా వచ్చిందా ఎందుకు ఈ విధమైన వేషములు వేసుకున్నవని. కనుక ఇలాంటి టీచర్లు కొంత మంది వుంటున్నారు. మొట్టమొదట తమ పిల్లలను సరియైన రీతిలోపల సర్దించాలి. స్వామి సంస్థలలో ఏ ప్రవర్తనలో వుండాలనే విషయమును అర్థము చేసుకోవాలి. ఇలాంటి వారు అధ్యాపకులైతే ప్రయోజనము ఏమి? భక్తి భక్తి అంటే కేవలము స్వామిపైన ప్రేమ వున్నంత మాత్రమునా కాదు. స్వామి ఆశయములను ఆచరణలో పెట్టినప్పుడే భక్తి యొక్క సహజమైన స్వరూపము నిరూపిస్తుంది. నేను ఒకదినము పిల్లవానికి మూడు రూపాయలు ఇచ్చాను నీవు barber దగ్గరకు పోయిరారా అని. వానికి పాపం ఏమి అర్థము కాలేదు. చిన్నపిల్లవాడు వాడికి ఏమి అర్థమవుతుంది. ప్రతి ఒకరికి ఆవిధంగానే చేస్తూ వుంటాను. పూర్వము భగవంతము కుమారుడు రాంబాబు అని ఆయన వుండేవాడు. మన కాలేజీలో Principal గా కొంతకాలము వుండేవాడు. నోటి పరిశుద్ధము అంటే చాలా అవసరము. ప్రధానమైన సుర్తునాది. ఒకదినము tooth paste tooth brush తీసుకుపోయి ఇచ్చాను. ఎందుకు స్వామి అన్నాడు. చాలామంది బెంగుళూరులో వున్న పిల్లలకు తెలుసు. పాపం నేను tooth paste brush కొనుక్కోటానికి డబ్బులేదు నేను ఇస్తున్నాను తీసుకో అన్నాను. పళ్ళు తోముకోటంలేదు. ఎలాంటి వారికైనా నేను teach చేస్తూ వుంటాను. కనుక ఈ విధమైన teaching చిన్నది పెద్దదని కాదు కేవలం వేదాంత మని కాదు లేక ఆధ్యాత్మిక మని గాని లౌకికమని గాని కాదు అన్ని విషయములలో కూడా నేను టీచరే. ఈరోజు 10 గంటలకు నేను ఇక్కడకు వస్తానన్నాను. 10 గంటలకు correct గా నేను వచ్చాను. ఒక్కనిమిషము కొంచెం లేటు చేశాడు మా నరసింహన్. కార్లో ఏమన్నానో అడగండి. correct గా నేను పోవాలి నీవు ముందు రావాలి ఒకనిమిషం లేటు చేశావు ఇకపైన తీసుకువెళ్ళను అని చెప్పాను.

ఈనాడు మన భారతదేశమునకు Chief election Commissioner వచ్చాడు అత్రి పేరిశాస్త్రి అని. ఆయన మొట్టమొదట త్వరగా పోవాలి. పాపం పోలీసు బందోబస్తు వుంది. అది చాలా కష్టంగా వుంది. అలాంటి వారిని త్వరగా పంపించటం మంచిదని మొట్టమొదట ఇంటర్వ్యూ వాళ్ళ ఇద్దరికే ఇచ్చాను భార్యాభర్తలకు. ఇతను

Chief. యితనికి వున్న power మరెవరికీ లేదు. ఎలక్షన్ లో వలతీసివేయువచ్చు చేర్చవచ్చు. రెండు విధాలా శక్తిసామర్థ్యములు వున్నవాడు. అతను ఆంధ్రుడు మంచి సంస్కారము కల యింటిలో పుట్టిన వాడు. స్వామి! నాలో యేమైనా లోట్లు వుంటే చెప్పాలి అన్నాడు. నేను చాలా responsibility తో వుంటున్నాను. స్వామి ఆశీర్వాదము కావాలని సహజంగా అడుగుతుంటారు. నాకు పెద్ద చిన్న రెండూ లేవు. ఏవరికైనా దోషము వుంటే గట్టిగా చెప్పుతాను. చెప్పాను. ఒక అర్థగంట బాగా తిట్టినాను. నీ హోదాకు నీ సంస్కారమునకు, నీ కుటుంబమునకు వుండిన స్థితిలో నీవు ఏరీతిగా ప్రవర్తిస్తున్నావు. కుటుంబము పేరును పాడు చేయకూడదు. నీవు శుద్ధ బ్రాహ్మణ యింట పుట్టినావు. ఉద్యోగము వున్నత ఉద్యోగము. దీనికి తగినట్టుగా నీవు ప్రవర్తించాలి. దీనికి విరుద్ధముగా వుంటున్నావు అనేటప్పటికి భార్యభర్తలు యిద్దరు గుర్తించుకొని యీ దోషములు యింకయెన్నటికి చేయమన్నారు. అప్పుడు తాను ఒక మాట చెప్పెను. లోకములో అనేక మంది సన్యాసులు, సాధువులు, కాషాయవస్త్రములు వేసుకున్న వారిని చూచాను. కేవలము సాధు వేషము వేసుకున్నసాక్షాత్ divinity అన్నదాయన. ఏవరూ హోదాలో వున్న నన్ను అనేటువంటి వారు లేరు. అందరు వాళ్ళను నమస్కారములు చేస్తూ గౌరవించే వారే వుంటారు. నేను గౌరవిస్తాను. మంచిని గౌరవిస్తాను. మంచికి దాసుడనై పోతాను. కొంచెం దోషముంటే దూర్వాసుడనై అయిపోతాను. ఎందుకంటే కావలసిన అవసరం. అది నాకోసం కాదు. సంస్థను వుద్ధరించే కోసమని. దేశమునకు ఆదర్శము నిరూపించే కోసమని. ఆ విధముగా నేను గట్టిగా లేక పోతే వీళ్ళందరు స్ఫూర్తి చెడిపోతారు. అప్పుడు చెప్పాను శాస్త్రీ నీ అధికారము నీకు వుండవచ్చును కానీ నా అధికారము నాది. అధికారము వుండేవాడు తప్పు చేసే వానిని దండించేటువంటి యిదిగా వుంటుండాలి. నీవు నా దగ్గరకు వచ్చావు నేను గురువు. నీవు శిష్యుడు. నేను నీ యింటికి వస్తే నీవు యజమానివి నేను నీ యింటికి వచ్చిన అతిథిని. నీవు యిప్పుడు అతిథివి. నేను యజమానిని. దీనికి తగినట్టుగా నడుచుకోవాలి అన్నాను. శిరసావహించి నడుచుకుంటానన్నాడు. అనగా honest లో పలనే ఘనత అభివృద్ధి అవుతుంది.

కనుక యీనాడు మన అధ్యాపకులందరు honest అనేది నేర్చుకోవాలి. నీ స్థానములో నీవు వుంటుండు. నీ గౌరవము నీవు అందుకో. నీ విద్యార్థులకు అందించవలసినది నీవు అందించు. దొంట్లో మాత్రం కాయమును, కర్మను అపవిత్రం చేసుకుంటే యీ దోషం నీది. కనుక మొట్టమొదట మన విద్యార్థులను తీర్చిదిద్దే నిమిత్తమై వారు కాలమునకు క్లాసులకు వస్తున్నారా లేదా, క్లాసులో నోట్సులు వ్రాసుకుంటున్నారా లేదా చక్కగా శ్రవణం చేస్తున్నారా లేదా, దీనికి తగిన response వస్తున్నదా లేదా యివన్నీ అధ్యాపకులు గుర్తించాలి. ఈ పరీక్షల విషయములో మాత్రము చాలా జాగ్రత్తగా వుండాలి.

ఇతరులు ఎవరు లేరు అధ్యాపకులు వుంటున్నారు కనుక నేను చెబుతున్నాను. గడచినపరీక్షలలోపల 1MBA పిల్లలందరు A grade లో వచ్చారు. ఎలా వచ్చారు. దానికి ఏ మాత్రము సరైన ఆధారము లేదు. ఈ marks ఇచ్చేదానిలో చాలా Correct గా ఇవ్వాలి. నిర్దయాదాక్షిణ్యములు యేమాత్రము చూపకూడదు. నిర్దయ చూపించినావంటే నా Institute గౌరవము పోతుంది. వ్రాసిన దానికి తగినట్లుగా ఇవ్వండి. పిల్లలకు నేను ఫేలౌతాననే పిల్లలకు A grade వచ్చిందంటే వాళ్లకెంత ఇదిగా వుంటుంది. ఈ MBA ఏమి విలువలేనిదా అనే దాంట్లో వారు భావాలు ప్రారంభము కావచ్చును. ఈ పిల్లలతోనేను కొద్ది కెనాల్ లో విచారించాను. స్వామి యీ తూరి నేను ఫెయిలైపోతాను పదో పన్నెండో వస్తుంది అని చెప్పే పిల్లలకు A grade వచ్చేటప్పటికి వారికే ఆశ్చర్యమైపోయింది. నీ జవాబు ఎలావుందంటే questions కి తగిన జవాబు ఇచ్చారు దాని వలన marks ఇచ్చామని చెబుతున్నారు. అది కరక్టు అయితే యీ 1st MBA కి తగిన questions ఇవ్వలేదు. చాలా low class వి ఇచ్చారు. ఆ స్థాయికి తగిన questions ఇవ్వాలి. అప్పుడే వారి శక్తిసామర్థ్యములు సాధించాలి. ఈనాడు 1st year లో మార్కులు ఇస్తే 2nd year లో వారు పూర్తి వ్యర్థమైపోతారు. వారికి యే విధమైన భయము వుండదు. ఈజీగా మార్కులు వస్తున్నాయని వారు తెలుసుకుంటారు. కనుక యీ విధముగా మార్కులు ఇచ్చే దాంట్లో లూజ్ వుండకూడదు. questions ఆ స్థాయికి తగిన విధంగా ఇవ్వాలి. ఆ Standard కు తగిన విధంగా వుండాలి. ఆ marks కూడను అట్లే వుండాలి. marks చాలా మంది grace marks క్రింద ఇస్తున్నారు. మీ grace మాకేమి అక్కరలేదు. నీ grace బోధించే దాంట్లో రూపొందించండి. అంతేగాని teaching లో లేకుండా marks లో మాత్రం ఇచ్చేస్తే ఇది పిల్లలకు cheat చేసినట్లువుతుంది. బోధించేదాంట్లో special grace ఎంతైనా అందించు. మార్కులు మాత్రం అతి జాగ్రత్తగా వుంటుండాలి. నా ఉద్దేశ్యము యేమంటే తిరిగి యీ విధముగా మార్కులు ఇస్తే తిరిగి special గా ఎవరినైనా పిలిపించి check చేయించవలసి వస్తుంది. ఆ విధమైన స్థాయికి మీరు తెచ్చుకోకుండా చూడండి. మన Institute కి తగిన గౌరవము, అధ్యాపకులకు తగిన గౌరవము, విద్యార్థులకు తగిన గౌరవము మనము కాపాడుకోవాలి. ముగ్గురి గౌరవము మనము కాపాడుకోవాలి. questions చక్కగా బోధించిన దాంట్లోనే ఇవ్వండి తప్పు లేదు. వాళ్లకు సులభముగా వుండాలని వాళ్లు easy గా pass కావాలని ఆ యొక్కదాని లోపల 100% ప్యాసైనారని పేరుప్రతిష్ఠలు మనకు అక్కరలేదు. Standard దిగజారకుండా చూచుకోవాలి. ఈ విధముగా ఎవరెవరి subject లోపల తగిన రీతిగా మీరు జాగ్రత్తను వహించి questions ఇవ్వటము లోపల దానికి marks ఇవ్వటము లోపల సరియైన రీతిగా పిల్లలకు మర్చిపోకుండా వుండే పద్ధతిని మీరు గుర్తించాలి.

ఇంకొకటి అందరు వుండినారు కనుక చెప్పవలసి వచ్చింది. కొన్ని

కొన్ని మహా అవసరమైన విషయములు వుంటుంటే మీరు Registrar కు VC కి వ్రాస్తూ నాకు ఒక కాపీ పంపిస్తూ వుండండి. నే information రాదు. Registrar, VC నుండి information రాదు. నేను ఏకోలగా నా పని చేసి పెట్టేది. మీరు complaint చేస్తే Registrar సరైన జవాబు ఇవ్వాలి సరియైన పనికి పూనుకోవాలి. పూర్వము రెండు నెలల లోపల ఈ computer విషయంలో చాలా గొడవ చేశారు. లక్షలను పెట్టి ఇన్ని విధుల చేసుకుంటే ఏమి లాభము వుంటుంది. పిల్లల కాలము వ్యర్థమై పోతుంది. కారణము ఏమంటే మేము వారికి తెలిపినామని వారు వీరికి మేము తెలిపినామని ఈ విధముగా చెబుతుంటే ప్రయోజనము లేదు. ఎప్పటి పని అప్పుడే చెయ్యాలి. వుండేది రెండు కాలేజీలు మనకు. ఈ రెండు కాలేజీలను బాధ్యతగా మనం చూసుకోలేక పోతే ఇంక మనము పెద్దపెద్ద దానిని ఏరీతిగా చూసుకోగలరు. ప్రతి ఒక్కటి స్వామి చూచుకోవాలంటే ఇది సాధ్యము కాదు. అయితే ఒక్కటి మాత్రం మీరు గుర్తించాలి. మీరు నేడు వుండవచ్చు రేపు పోవచ్చు నాకు తప్పేది కాదు. కనుక నేను ఇంత feel చేయవలసి వస్తున్నది. పిల్లల యోగక్షేమములను దృష్టియందుంచుకొని వారి శ్రేయస్సును మీరు కోరి ప్రవర్తించాలి. వారి ప్రేయస్సు కోసం పాటుపడకండి. ప్రేయస్సుగా వాళ్ళ ఇష్టమును మాత్రమే మీరు అనుసరించటము అట్లు కాదు వారి శ్రేయస్సును మీరు దృష్టిలో పెట్టుకోవాలి. వారలకు శ్రేయస్సును చెప్పేవాడే గురువు. అంతే గాని వాళ్ళ ఇష్టాన్ని గురించి చెబుతూ పోతుంటే మనం చెడగొట్టిన వారమవుతాము. వారి హితమును గురించి ఆలోచించాలి.

అన్నింటికంటె ముఖ్యముగా మనము ఈ పని చేస్తే స్వామికి ఇష్టమా కాదా నేను ఇప్పుడు చేస్తున్నది స్వామికి ఇష్టమా కాదా అని స్వామి ఆశయములను దృష్టిలో పెట్టుకొని చెయ్యండి అది బాగుపడుతుంది. ఇది కేవలము నా స్వార్థము నిమిత్తమైన కోరేటువంటిది కాదు. పిల్లల శ్రేయస్సుకే నేను కోరుతున్నాను. పిల్లల యొక్క నడతలయందుగాని పిల్లల behaviour నందుగాని, పిల్లల manners యందుగాని చక్కగా వుంటే లోకము అంతా వారిలో ఆదర్శముగా వుంటుంది. కనుక మీరు గొప్ప విశాలమైన భావము తీసుకోండి. అప్పుడే మన Institute ఘనత కూడను లోకానికి గుర్తించటానికి వీలవుతుంది. శాస్త్రి వచ్చి చెప్పాడు ఇంత గొప్పగా జరుగుతున్నది ఏ పేపరులోనైనా వేయలేదే వివరికి మీరు తెలుపటంలేదే advertise చేయటంలేదే అన్నాడు. నేను చెప్పాను అయ్యా శాస్త్రీ! ఖర్చుకాని వస్తువుకు advertise చేస్తారు. ఖర్చయ్యే వస్తువుకు stock వుండదు. advertise చేయనవసరం లేదు. అన్నాను. మంచిదానికి advertise చేయనక్కరలేదు. ఆ విధంగా చెప్పినప్పుడు వాడు చాలా సంతోషించాడు. ఇదే నిజమైన నిస్వార్థమైన సంస్థలు అన్నాడు. అనేక సంస్థలు మీరు చూడండి medical colleges Eng colleges Raman colleges Raman Hostels డబ్బు కోసం. మాకు ఆ దందా అక్కరలేదు. మాకు కావలసిన ధనము ఒకటే విద్యార్థుల యొక్క

సద్గుణములే ధనము. మీరు సద్గుణవంతులైతే అదే పెద్ద ధనము. దాని నిమిత్తమై నేను ఇన్ని విధములుగా పోరాడుతున్నాను. కనుక నా ఆశయములకు తగినట్లుగా అధ్యాపకులు కూడను తోడు నీడగా వుంటుండి తగిన రీతిగా దీనిని అభివృద్ధిగా విస్తరని నేను ఆశిస్తూ ఆశీర్వదిస్తూ నా దివ్య ప్రసంగాన్ని విరమిస్తున్నాను.

ఇంకొకటి అధ్యాపకులు. కొన్ని complaints వస్తుంటాయి. ఈ కంప్లెయింట్సులో మనము యేమాత్రము ప్రవేశించకూడదు. ఇది మంచిది కాదు అధ్యాపకులకు ఎందుకంటే టీచర్సు ఈ విధముగా కంప్లెయింటు చేస్తే విద్యార్థులను bad ని అనుసరింపచేసే వారౌతారు. కనుక ఈ విధంగా complaint అనేది యేమాత్రము వుండకూడదు. ఒకరిపై ఒకరు యేమాత్రము చెడ్డ తలుచుకోకూడదు. అందరూ ఒక సంస్థలో వున్న కుటుంబీకులుగా వుండాలి. ఈ సంస్థ ఒకే కుటుంబము. అధ్యాపకులందరు brothers. ఒక్క కుటుంబముగా మనము భావించుకున్నప్పుడు ఈ complaints కు మనము అవకాశము ఇవ్వకూడదు. అధ్యాపకులలో కూడను ఒకరిపైన ఒకరు చెప్పుకోటం జరుగుతున్నది అది మంచిది కాదు. ఉత్తమ అధ్యాపకులు ఈ విధమైన చిల్లర మార్గములో ప్రవేశించరాదు. నీ పని నీవు చేయి. ఎవరి పని వారు చూచుకోండి. Do your duty sincerely. మీకు కావలసినవి నన్ను అడగండి నేను అనుకూలములు చేస్తాను. అంతేగాని complaints మాత్రం వుండకూడదు. ఇంక పిల్లలను inspire చేయండి. ఈ విధముగా అధ్యాపకులు ఆదర్శవంతమైన అధ్యాపకులుగా తయారు కావాలి. మనం కూర్చోటములో గాని, నడుచుకోటంలో గాని, మాట్లాడటంలో గాని అన్నింటిలోను ఒక ఆదర్శము నిరూపించాలి. అప్పుడే పిల్లలకు సరియైన రీతిలో చెప్పటానికి వీలవుతుంది. కొంతమంది పిల్లలు చాలా వికారంగా కుర్చీపైన కూర్చొని వుంటారు. కారణం ఏమంటే అధ్యాపకులు ఆ విధంగా కూర్చోటం వలన పిల్లలు ఆ రకంగా కూర్చుంటారు. అధ్యాపకులు చక్కగా కూర్చుంటే విద్యార్థులు చక్కగా కూర్చుంటారు. అందరూ straight గా వుండాలి. అది నాకు చాలా అవసరము. అది చేస్తే నాకు ఎంతో ఆనందము వేస్తుంది. పిల్లలు straight గా కూర్చున్నప్పుడు ఎంతో ఆనందము వేస్తుంది. వాళ్లు వంగి కూర్చుంటే చాలా బాధ కలుగుతుంది. అది తప్పు కాదనుకుంటాము గాని అది పెద్ద ఆదర్శవంతమైన తప్పు. చక్కగా కూర్చుంటే ఇతరులు చక్కగా కూర్చుంటారు. మనము చేసేది చూపేది నేను అట్లే వుంటాను. అదే నాకు తృప్తి. నేను correct గా వుంటాను. నేను correct గా చేస్తాను. Correct గా చెబుతాను. కనుక నాకు చెప్పే అధికారము వుంటున్నది. ఎలాంటి సమయంలో కూడ నేను bend చేయను. అందువలన నేను 64 అయినప్పటికి చక్కని చెరకు తుండు మాదిరి వుంటున్నాను.

అధ్యాపకులారా! ఇది మన ఇల్లు. మనలో మనకు వున్న లోటుపాట్లు చక్కదిద్దుకోటం మన కర్తవ్యము. మనలో వున్న లోటుపాట్లు సరిదిద్దుకోటము

125068920

నకు మనకు అధికారము వుంటున్నది. ఈ సంవత్సరము ప్రారంభమునందు అన్నిరకము
లగా చక్కగా సరియైన discipline చేస్తే భవిష్యత్తులో ఆదర్శముగా అభివృద్ధి అవుతుం
ది. అందుకోసమే V.C; Registrar బెంగుళూరుకు వచ్చినప్పుడు చెప్పాను. నేను వ
స్తున్నాను. ఈ తూరి వదలిపెడితే ప్రయోజనము లేదు. ప్రతి దానియందు నేను
interfere అవుతానని చెప్పాను. classes విషయంలో గాని, teachers విషయంలో
గాని నేను ప్రవేశిస్తానని చెప్పాను. లేకపోతే ఇది ఒక సత్రమా చావడియా free గా మన
ము education ఇస్తూ పిల్లలను ఎందుకు చెడుపాలి. పిల్లలను అభివృద్ధిగావిం
చి ఆదర్శ పురుషులుగా తయారు చేయాలని తలపెట్టి కేవలము ఇది సత్రము మా
దిరి తయారు చేస్తే ఇది యేమి ప్రయోజనం లేదు. కనుక యీ పిల్లలకు సరైన శిక్ష
ణ ఇచ్చే నిమిత్తమై నేను యిందులో ప్రవేశిస్తున్నాను. అప్పుడే సరియైన విధముగా
యీ సంస్థ రూపొందుతుంది. దీనికి తగినట్టుగా అధ్యాపకులు కూడను చేదోడు వాదోడు
గావుంటుండాలి. అధ్యాపకులు విద్యార్థులను యీ విధముగా గమనించాలని ఆశిస్తున్నాను.
ఎవరైనా మీకు తగిన respect ఇవ్వకపోతే తగిన discipline గా నడుచుకోకపోతే
తక్షణమే క్లాసులోనుండి బయటకు పంపండి. అదే మీరు నాకు చేయవలసిన సహా
యం. ఆవిధంగా ఇక్కడ మీరు, అక్కడ హాస్టలులో warden, పిల్లలు యీవిధము
గా ప్రవర్తిస్తే నాకు అంత పెద్ద భారము వుండదు. మీరు మీ పనులు చేయకుండా
పోవటంచేతనే యీ బాధ్యత నాపై పడింది. కనుక నా జంట్లో భాగము వహించి
యీ విధమైన సహాయము లోపల స్వామికి తోడ్పడాలని ఆశిస్తున్నాను.